Fig 1: Press Note regarding Cash Award for Distinguish Students.

ఈనాడు
epaper.eenadu.net

ఆదివారం 5 మే 2019




మాట్లాడుతున్న సివిల్ జడ్జి ముక్తిదా

# ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ బోధన

**జగిత్యాల విద్యానగర్, న్యూస్ టుడే:** ప్రభుత్వ కళాశాలల్లోనే జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కలిగిన అధ్యాపకులచే ఉత్తమ బోధన సాధ్యమని జిల్లా సివిల్ జడ్జి ముక్తిదా పేర్కొన్నారు. ప్రభుత్వ ఎస్. కె. ఎన్. ఆర్. కళాశాలలో క్రీడలు, సాహిత్య, సాంస్కృతిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ఉత్తమ అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సువిశాలమైన క్రీడామైదానం, గ్రంథాలయం తదితరాలను వినియోగించుకొని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. కాసుగంటి ట్రస్ట్ నిర్వాహకుడు కాసుగంటి లక్ష్మణ్‌కుమార్, ఆర్ట్స్ సైన్స్ విభాగాల్లో ఉత్తమ విభాగాల్లో ముందు వరుసలో నిలిచిన ఒక్కో విద్యార్థికి రూ. 51 వేల చొప్పున మొత్తం 1.53 లక్షలను ప్రోత్సాహక నగదు బహుమతిగా అందజేశారు. ప్రతిఏటా ఇదేవిధంగా ఉపకారవేతనాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు పోటీ తత్వంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. అనంతరం క్రీడా, సాహిత్య, సాంస్కృతిక అంశాలలో విద్యార్థులు తమ ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ భాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది ఎస్వీ బాలసుబ్రమణ్యం, రాధాకిషన్, రవికుమార్, అధ్యాపకులు ఎలిజబెత్ రాణి, మధుసూదన్, ప్రకాష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

Date : 05/05/2019 EditionName : TELANGANA PageNo : 16

